జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 30 మే 2026 పేజీలు : 14







## విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

# తెలంగాణ అవతరణ వేడుకలకు
# ఘన ఏర్పాట్లు

## అధికారులతో కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్ష



**భువనగిరి, మే 29(ప్రజాజ్యోతి న్యూస్)**

: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో తెలంగాణ అవతరణ ...మిగతా 2లో

## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు సన్మానం



**ఆలేరు మే 29 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, రెండో కౌన్సిలర్ వాన రాసి మరియమ్మ మార్క్ గురువారం యాదగిరిగుట్టకు ఐటిఐ శాఖ మంత్రివర్యులు దుదిలా శ్రీధర్ బాబు వద్ద కొనుగోలు కేంద్రం విజిట్ కు వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆంజనేయులు, సంపత్, తదితరులు ఉన్నారు.

## మెరుగైన ఆటతీరుతో జాతీయ స్థాయిలో రాణించాలి.. కిషన్ రాథోడ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 29(ప్రజాజ్యోతి):**

క్రికెట్‌లో మెరుగైన ఆట తీరుకనబర్చి జాతీయ స్థాయిలో రాణించాలని కిషన్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వాల్యాతండాకు చెందిన ధరావత్ వెంకన్న కొడుకు క్రికెట్ క్రీడాకారుడు విష్ణుకు క్రికెట్ కిట్ ను బహూకరించి మాట్లాడారు. అండర్ 19 లీగ్స్ హైద్రాబాద్‌లో తన ఆటతీరుతో రాణిస్తున్న కిషన్ మున్ముందు జాతీయ క్రీడల్లో రాణించి సొంత ఊరుతో పాటు,రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు తమకు ఇష్టమైన క్రీడలవట్లు దృష్టి సారించి వ్యక్తిగతమైన ప్రతిభతో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ రవినాయక్,ధరావత్ అనిల్ నాయక్, ధరావత్ వెంకన్న పాల్గొన్నారు.

## కేన్స్ రెడ్ కార్పెట్‌పై మెరిసిన పోచంపల్లి ఇక్కత్

### రష్మీ ఠాకూర్‌కు నేత కార్మికుల ఘన స్వాగతం



**భూదాన్ పోచంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ చేనేత కళకు ప్రపంచ వేదికపై అరుదైన గౌరవం దక్కింది. ఫ్రాన్స్‌లో జరిగిన ప్రతిష్టాత్మక 79వ ఫెస్టివల్ డి కేన్స్‌లో పోచంపల్లి ఇకాట్ చేనేత వైభవాన్ని ప్రదర్శించి చరిత్ర సృష్టించిన తెలంగాణ ఇకాట్ బ్రాండ్ అంబాసిడర్, మిస్ ఆసియా ఇంటర్నేషనల్ రష్మీ ఠాకూర్‌కు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోచంపల్లి నేత కార్మికులు ఘన స్వాగతం పలికారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ టై అండ్ డై ...మిగతా 2లో

## ప్రజాజ్యోతి కథనంతో కదిలిన అధికారులు

### ప్రమాదకర ఫ్యూజ్ బాక్స్‌కు వెంటనే మరమ్మతులు



## విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**నాంపల్లి,మే,29(ప్రజాజ్యోతి):**

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అమ్మాలని మండల వ్యవసాయ అధికారి బండారు శివ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బందితో సంయుక్తంగా విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, లైసెన్సులు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నకిలీ, గడువు ముగిసిన లేదా అనుమతి లేని విత్తనాల విక్రయాలను జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సీడీ యాక్ట్ 1966 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం ప్రతి విత్తన విక్రేత తప్పనిసరిగా రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, బిల్ బుక్స్ మరియు స్టాక్ రిజిస్టర్లు అటెస్టేషన్ చేయించుకోవాలని సూచించారు. అలాగే సబ్ ఇన్స్పెక్టర్ కే. లింగారెడ్డి మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా నిబంధనలు ఉల్లంఘించి విత్తన వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. బిల్లు తీసుకోవడం ద్వారా విత్తనాల కంపెనీ వివరాలు మరియు భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురైతే పరిష్కారం పొందేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ వేడుకలకు ఘన ఏర్పాట్లు

### అధికారులతో కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు.జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, అతిథులకు ఆహ్వాన పత్రాల పంపిణీ, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలను విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలతో పాటు అమరవీరుల స్థూపం, ప్రధాన వేదిక అలంకరణలను పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఏవో అంజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి కథనంతో కదిలిన అధికారులు

### ప్రమాదకర ఫీజ్ బాక్స్‌కు వెంటనే మరమ్మతులు

**భూదాన్ పోచంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలో ప్రజలకు ప్రాణాపాయంగా మారిన కరెంట్ ఫీజ్ బాక్స్‌పై ప్రజాజ్యోతి పత్రికలో శుక్రవారం ప్రచురితమైన "కరెంట్ నిర్లక్ష్యం.. ప్రాణాలపై ముప్పు -- ముక్తాపూర్‌లో ప్రమాదకరంగా మారిన కరెంట్ ఫీజ్ బాక్స్" కథనం అధికార యంత్రాంగాన్ని కదిలించింది. గ్రామ పంచాయితీ సమీపంలో నేలమట్టానికి దగ్గరగా ప్రమాదకరంగా ఉన్న ఫీజ్ బాక్స్ కారణంగా స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతుండగా, ప్రజాజ్యోతి కథనం వెలువడిన వెంటనే అధికారులు స్పందించారు. అదే రోజు సిబ్బంది అక్కడికి చేరుకుని ఫీజ్ బాక్స్‌ను పైభాగంలో సురక్షితంగా అమర్చడంతో పాటు బాక్స్‌కు డోర్ ఏర్పాటు చేసి ప్రమాదాన్ని తొలగించారు. అధికారుల తక్షణ చర్యలతో గ్రామస్తులు ఊరట చెందారు. ఈ సందర్భంగా



ప్రజాజ్యోతి

29 May 2026 - Page 7

**కరెంట్ నిర్లక్ష్యం.. ప్రాణాలపై ముప్పు!**

ముక్తాపూర్‌లో ప్రమాదకరంగా మారిన కరెంట్ ఫీజ్ బాక్స్

భూదాన్ పోచంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కరెంట్ స్తంభానికి చెందిన ఫీజ్ బాక్స్ నేలకి అతి దగ్గరగా ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం చిన్నారులు ఆడుకుంటూ, యువకులు తిరుగుతూ, వృద్ధులు రాకపోకలు సాగించే ప్రదేశంలో ఇలా ప్రమాదకరంగా ఫీజ్ బాక్స్ ఉండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఎప్పుడెప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంతో గడుపుతున్నాం" అంటూ స్థానికుడు మునుకుంట్ల బాలరత్నం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పలుమార్లు మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. "చిన్నపిల్లలు తెలియక ముట్టుకుంటే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఏదైనా అనర్థం జరిగితే ఆ కుటుంబాలు రోడ్డున పడాల్సిందే" అంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందించడం కంటే ముందుగానే అధికారులు చొరవ తీసుకుని ఫీజ్ బాక్స్‌ను ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

స్థానికుడు మునుకుంట్ల బాలరత్నం మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన అధికారులకు, సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన ప్రజాజ్యోతి పత్రికకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## కేన్స్ రెడ్ కార్పెట్‌పై మెరిసిన పోచంపల్లి ఇక్కత్

### రష్మీ ఠాకూర్‌కు నేత కార్మికుల ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

సిల్క్ సారీస్ మాన్యుఫ్యాక్చరర్స్ మరియు పోచంపల్లి ప్రొడక్షన్ హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండీక్రాఫ్ట్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ట్రస్ట్ ఛైర్మన్, ప్రొడ్యూసర్ కంపెనీ సీఈఓ తాడక రమేష్ నాయకత్వంలో జరిగిన ఈ స్వాగత కార్యక్రమంలో సుమారు 30 మంది నేత కార్మికులు, కళాకారులు, మహిళా నేతలు పాల్గొన్నారు.కేన్స్ రెడ్ కార్పెట్‌పై రష్మీ ఠాకూర్ ధరించిన ప్రత్యేక దుస్తులు పూర్తిగా తెలంగాణకు చెందిన అసలైన పోచంపల్లి ఇకాట్ చేనేతతో రూపొందించబడినవి. "పోచంపల్లి టు కేన్స్" అనే ప్రత్యేక థీమ్‌తో రూపొందిన ఈ వస్త్ర సమాహారం తెలంగాణ చేనేత కళా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. నిజాంల వారసత్వానికి ప్రతీకగా నిలిచే హైదరాబాదీ ముత్యాలు ఆ వస్త్రాలకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి.ఈ సందర్భంగా రష్మీ ఠాకూర్ మాట్లాడుతూ, "ఈ గౌరవం నాకు మాత్రమే కాదు.. తరతరాలుగా పోచంపల్లి చేనేత సంప్రదాయాన్ని నిలబెట్టిన ప్రతి నేత కార్మికుడిదీ. కేన్స్ వేదికపై తెలంగాణ చేనేతకు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం" అని అన్నారు.తాడక రమేష్ మాట్లాడుతూ, "ప్రపంచ ఫ్యాషన్ వేదికపై పోచంపల్లి ఇకాట్‌కు గుర్తింపు తీసుకురావడం తెలంగాణ నేత కార్మికుల ప్రతిభకు నిదర్శనం. రష్మీ ఠాకూర్ కేన్స్‌లో పోచంపల్లి ఖ్యాతిని ప్రపంచానికి చాటారు" అని పేర్కొన్నారు.పోచంపల్లి కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, తాడక రజిని, గుర్రం హేమలత, అంకం కవిత, గుండు జ్యోతి, ఎలాగంధల చందన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కేన్స్‌లో పోచంపల్లి ఇకాట్ ప్రదర్శన భారత చేనేత రంగానికి ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని నేత కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రారంభమైన పాలీసెట్--2026 కౌన్సిలింగ్

### - జూన్ 3వ తేదీ వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్,వెబ్ ఆప్షన్లు

### - హెల్ప్ లైన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఐలయ్య

**నాగార్జునసాగర్,మే 29 ప్రజా జ్యోతి**





స్థానిక నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్--2026 హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ప్రక్రియ శుక్రవారం అత్యంత క్రమశిక్షణతో ప్రారంభమైంది.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం జూన్ 3వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వెల్లడించాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య మాట్లాడుతూ,కౌన్సిలింగ్ తొలి రోజున సుమారు 40 మంది విద్యార్థులు హాజరై తమ ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసుకున్నారని తెలిపారు.సమీప ప్రాంతాల విద్యార్థులు, తల్లిదండ్రులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా,స్థానికంగా ఏర్పాటు చేసిన ఈ హెల్ప్ లైన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.అలాగే జూన్ 3వ తేదీ వరకు



వెబ్ ఆప్షన్ల ద్వారా తమకు నచ్చిన పాలిటెక్నిక్ కళాశాలలను,కోర్సులను ఆన్‌లైన్ లో ఎంపిక చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ వివరించారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మరియు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కౌన్సిలింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు కళాశాల సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.కౌన్సిలింగ్ కేంద్రం వద్ద త్రాగునీరు,వెయిటింగ్ హాళ్లతో పాటు సర్టిఫికేట్ వెరిఫికేషన్ వేగంగా జరిగేలా సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కౌన్సిలింగ్ సిబ్బంది,అధ్యాపకులు మరియు సాంకేతిక బృందం పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ లు, పి పి ఈ కిట్లు, పనిముట్లు పంపిణీ



**మోత్కూరు, మే 29 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందికి, కార్యాలయ సిబ్బందికి యూనిఫాం, పి పి ఈ కిట్లు, పారిశుధ్య పనిముట్లు తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామేల్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందికి ప్రతి నెల వేతనాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కీబోర్డ్ ప్లేయర్ గా గిన్నిస్ రికార్డ్ సాధించిన డాక్టర్ పల్లా శాంతకుమారి

**దామరచర్ల, మే 29,( ప్రజాజ్యోతి ):**

నిరవధికంగా కీబోర్డ్ వాయించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించింది దామరచర్ల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ పల్లా శాంతకుమారి. శుక్రవారం హైదరాబాదులోని గచ్చిబౌలిలో విక్టరీ ఆడిటోరియం ప్రాంగణంలో గిన్నిస్ అచీవర్స్ మీట్ లో ఈ అవార్డు ఆమె అందుకున్నారు. గత ఫిబ్రవరి రెండవ తారీఖున హైదరాబాదులో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో ఆగకుండా గంటపాటు కీబోర్డ్ వాయించడంలో పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 దేశాల నుండి 2000 మంది కీబోర్డ్ వాయిద్య కళాకారులు పాల్గొన్నారు. అందులో 777 మంది విద్యార్థులు ప్రతిభ చూపి ఎంపిక కాగా, వారిలో మొదటి స్థానంలో నిలిచారు డాక్టర్ శాంత కుమారి. హల్లేల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టు దండింగి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గిన్నిస్ రికార్డు సాధించిన డాక్టర్ శాంతా కుమారిని గ్రామ పెద్దలు,కుటుంబ సభ్యులు అభినందించారు. ముందు ముందు మరిన్ని రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు.



# పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలి

## సమాజానికి పెన్షనర్లు ఆదర్శంగా నిలవాలి
## రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య



**కోదాడ టౌన్,మే 29 (ప్రజా జ్యోతి):**

విశ్రాంత ఉద్యోగులు తమ శేషజీవితంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని



రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మే నెలలో పుట్టినరోజు జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి విశ్రాంత ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసినప్పటికీ సమాజంపై బాధ్యతతో పెన్షనర్లు సేవా రంగంలో ముందుకు సాగాలన్నారు. అనుభవజ్ఞులైన విశ్రాంత ఉద్యోగుల సలహాలు, సూచనలు సమాజ ప్రగతికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు.ఈ సామూహిక వేడుకలు సభ్యుల మధ్య ఆత్మీయతను, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం జన్మదినం జరుపుకునే పెన్షనర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వరకాల జానయ్య, ఉపాధ్యక్షులు యస్ దాని, భ్రమరాంబ, హాజీ నాయక్, జెగిని షంబయ్య, తిరుపతమ్మ, పొట్ట జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# “నారా లోకేష్ ప్రకటన పట్ల హర్షం”

**కోదాడ టౌన్, మే 29 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పునర్వైభవానికి భాధ్యత తీసుకుంటున్నట్లు పార్టీ మహానాడులో నేషనల్ వర్కింగ్ ప్రసిడెంట్ నారా లోకేష్ ప్రకటించడం పట్ల తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు హర్షం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో గత 22 సంవత్సరాలుగా అధికారంలో లేకపోయినా పార్టీ పట్ల విధేయతతో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న కార్యకర్తలకు లోకేష్ ప్రకటన నూతన ఉత్తేజాన్ని కలిగించిందని చెప్పారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల చేతగానితనంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయి తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కార్యదక్షత, పట్టుదల ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మార్గదర్శనంలో 2029 సం.లో తెలంగాణలో సైతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.



# ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు



**ఆలేరు మే 29 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో టిడిపి పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సామిరెడ్డి ఆధ్వర్యంలో స్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరి చేసి వారిచిత్రబటానికి పూలమాలు వేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ దావకాన లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

**ఆలేరు మే 29 ప్రజా జ్యోతి**



తుఫాన్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. ఆలేరు సిఐ యాలాద్రి, ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు పట్టణంలో ఐటిఐ కళాశాలలో లెక్చరర్ గా తిధులు నిర్వహిస్తున్న సుంకరనేని శ్రీనాథ్ 36 సంవత్సరాలు ఆలేరు గ్రామం నుండి జనగాం టౌను కు టీవీఎస్ అపాచీ బండిమీద వెళ్తున్న క్రమంలో రాత్రి 11 గంటల సమయంలో కే ఏ 32 సి 40 59 అను తుఫాన్ వాహనం డ్రైవర్ సిద్దారం నిర్లక్ష్యంగా అతివేగంతో నడుపుతూ బైకును గట్టిగా గుద్దడంతో శ్రీనాధుకు తలకు తీవ్ర గాయమై హాస్పిటల్కి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మరణించినారు. భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

# మోడీ బీ జే పీ కేంద్ర ప్రభుత్వానికి కార్పోరేట్ సంస్థలపై ఉన్న ప్రేమ రైతులపై లేదు

**ఆలేరు మే 29 ప్రజా జ్యోతి**



కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కు దేశంలో బడా కార్పోరేట్ సంస్థల అధిపతులపై ఉన్న ప్రేమ, దేశానికి తిండి పెడుతున్న రైతన్నలపై లేదని అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి, జిల్లా అద్యక్షులు కల్లెపు అడివయ్య స్పష్టం చేశారు.

మే 27 నుండి 31 వరకు మోడీ నామ మాత్రం కనీస మద్దతు ధర ను వ్యతిరేకిస్తూ ఆర్డర్ ప్రతులను దహనం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కే ఎం) ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏ ఐ కే ఎం ఎస్ ఆధ్వర్యంలో రైతులు కనీస మద్దతు ధర ఆర్డర్ ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా భిక్షపతి, అడివయ్య మాట్లాడుతూ,వారికి క్వింటాకు కేవలం 72/- ప్రకటించడం అంటే రైతులను మోడీ ప్రభుత్వం అడుకునే వాళ్ళు గా చూస్తుందని,అందుకే కనీస మద్దతు ధర అంటే బీ జే పీ కి భిక్షం వేసినట్లుగా చూస్తుందని ఆరోపించారు.ఆరుగాలం కష్టపడి లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పుట్ల కొద్ది ధాన్యాన్ని దేశానికి అందిస్తే ఆ రైతు శ్రమను,పెట్టుబడిని ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఎంగిలి మెతుకులు విసిరినట్లుగా కింటా కు 72/- ప్రకటించడం దేనికి నిదర్శనమో రైతులు అర్థం చేసుకుంటున్నారని అన్నారు.

వారంలో అయిదుసార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన మోడీ బీ జే పీ,రైతులకు కనీస గిట్టుబాటు ధరలు ప్రకటించకపోవడం అన్యాయం అని అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పే పాలకులు ఆ రైతు వెన్నుపూస ను విరగొడుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్, జిల్లా అద్యక్షులు పద్మ సుదర్శన్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,జిల్లా నాయకులు పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి,తమ్మడి అంజయ్య,మార్కెట్ యార్డు హమాలీ కార్మిక నాయకులు కర్రె శ్రీకాంత్, దొప్ప వెంకటేష్,కడకంచి మహేష్, కర్రె మల్లేష్, జోగు కుమార్,బాలరాజు,దడిగే రవి, అయిల కృష్ణ,కె.సురేష్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు కొమ్మిడి గోపాల్ రెడ్డి, పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్,గోవిందు పరమేశ్,రైతు.కూలీలు ఆలేటి యాదగిరి, ఆలేటి మంగమ్మ, ఐ ఎఫ్ టి యు నాయకులు దార యాదగిరి, కల్లెపు చంద్రయ్య,ఓరుగంటి మైసయ్య,కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి,నర్సింహారెడ్డి, ఊరడి రామ చంద్రు, ఆకుల కృష్ణ,కొమ్మిడి గాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి



**ఆలేరు మే 29 ప్రజా జ్యోతి**

ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని దొంగ ఓట్లను గుర్తించి తొలగించాలని ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లయితే వాటిని వెంటనే సవరించాలని బిజెపి మండల అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ బి ఎల్ ఎ టూ లు బిఎల్ఓ తో కలిసి సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి ఓటర్కు న్యాయం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిరుమలరెడ్డి, చిర రవీందర్, గాజుల బాలరాజు, కృష్ణారెడ్డి ,జితేందర్ రెడ్డి, మల్లగా అశోక్, సత్యనారాయణ ,తిరుమలేష్ ,సాయి ,బంగారి ,క్రాంతి ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## ఆలేరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి

**ఆలేరు మే 29 ప్రజా జ్యోతి**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి



అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో సర్వసభ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత సమావేశంలో తీర్మానించిన పనుల యొక్క పురోగతి గురించి మాట్లాడారు. జమ ఖర్చుల గురించి చర్చించారు. ఇతర అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు. మార్కెట్ కమిటీ నుండి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అధికారులు తదితరు పాల్గొన్నారు

# కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్

**ఆలేరు మే 29 ప్రజా జ్యోతి**

వడ్ల కొనుగోలు ప్రారంభం చేసి దాదాపు రెండు నెలలు కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ధాన్యమును కొనడానికి కాలయాపన చేస్తుందని బిఆర్ఎస్ మండలాధ్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాక గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ వద్ద ఆలేరు నుండి సిద్దిపేట హైవే రోడ్డు దిబ్బంధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రారంభించి రెండు నెలలు కావస్తున్న 35% వడ్లు కొనుగోలు చేసిందన్నారు ఇంకా 65% ఒడ్లు కళ్ళల్లోనే ఉన్నాయన్నారు. రోహిణి కార్తి వచ్చినప్పటికీ కూడా వడ్ల కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న చేతకాని ప్రభుత్వం అని మండిపడ్డారు. సైకిల్ యాత్ర అని స్థానిక ఎమ్మెల్యే ఫోజులు కొడుకు వారం రోజుల్లో వడ్లు మొత్తం పూర్తి చేస్తాం రైతాంగాన్ని ఆదుకుంటాం అని అబద్ధపు హామీలతో పబ్బం గడిపారన్నారు. తప్పకుండా మీకు రైతులు గోరి కడతారన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు భానుచందర్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, సోమయ్య ,బాల మల్లేష్ గడ్డం నాగరాజు, శంకర్ సంపత్ ,ప్రవీణ్ ,పాండు ,బాలరాజు ,నరేష్ ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలి

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**గరిడేపల్లి,మే 29(ప్రజా జ్యోతి):**

పాలకులు మారుతున్నా వ్యవసాయ కార్మికుల జీవితాల్లో మార్పు రావడం లేదని, తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని మేదరమెట్ల సీతారామయ్య భవన్లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మూడో మహాసభల ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలు పెరగడం లేదని,యాంత్రికరణతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన కొత్త విధానాలు కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని విమర్శించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని,భూమిలేని వ్యవసాయ కార్మికులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.50 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు రూ.7,500 పింఛన్ ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా జూన్ 10,11 తేదీల్లో గరిడేపల్లిలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మూడో మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడిగా జూలకంటి రంగారెడ్డి,అధ్యక్షుడిగా రావిరాల సుందరయ్య (రిటైర్డ్ ఎస్సై ), ఉపాధ్యక్షులుగా ములకలపల్లి రాములు పారేపల్లి శేఖర్ రావు,నాగారపు పాండు, ప్రధాన కార్యదర్శిగా మట్టిపల్లి సైదులు, సహాయ కార్యదర్శిగా పులుసు సత్యం, జంపాల స్వరాజ్యం,సిరికొండ శ్రీను, పోసనబోయిన హుస్సేన్,పటాన్ మహబూబ్ అలీ,సహాయ కార్యదర్శిగా షేక్ యాకూబ్,కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్,పాండు నాయక్,వట్టపు సైదులు,బాలు నాయక్, కోశాధికారిగా దోసపాటి భిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## కరెంటు, నీళ్ల సమస్యతో అల్లాడుతున్న కోమటికుంట

**మూడు రోజులైనా ఇటువైపు రాని అధికారులు**

**ఫోన్లు కూడా ఎత్తని అధికారులు**

**తీవ్ర నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు**



**పాలకవీడు, మే 29(ప్రజా జ్యోతి ):**

అసలే ఎండాకాలం మే నెల మరీ రోహిణి కార్తెలో రోళ్లు పలిగే ఎండతో 43డిగ్రీల ఎండలతో ప్రజలు అల్లాడుతుంటే గత మూడు రోజులనుండి పాలకవీడు మండలంలోని కోమటికుంట గ్రామ పరిసర గ్రామాలలో కరెంటు సరిగా ఉండటం లేదు సరికదా గృహ అవసరాలకు వాడటానికి నీళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నా ప్రజలు. ఈ విషయం పై వి ద్యుత్ అధికారులకు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తరు ఎత్తిన ప్రాబ్లమ్ ఉన్నది ఎక్కడో చూస్తున్నారు అంటున్నారు. ఇదే మాట మూడు రోజుల నుండి చెబుతున్నారు.ప్రస్తుతం కోమటికుంటలో కరెంటు సంగతి టి వి సీరియల్ లో యాడ్ లాగా వచ్చి పోతుంది. ఇంత జరుగుతున్నా ఈ వైపుకి లైన్ మెన్ రావటం లేదు, ఏ ఈ రావట్లేదు. ఎందుకు రావటం లేదు అని అడిగితే మొన్న జాన్ పహాడ్ దర్గా వద్ద కరెంట్ తో ఒక వ్యక్తి చనిపోవటం జరిగింది. అందుకు మమ్ములను నిందు తులుగా చేసి మా పై దాడి చేసి, మాకు చెరో ఐదు లక్షలు దండగ వేశారు అందువలన మేము రాలేము అని అంటున్నారు. ఎండలకి ప్రజలు అల్లాడుతుంటే, ఫీల్డు మీరు రాక మీ క్రింది స్థాయి ఉద్యోగులు రాక, కరెంటు సమస్య ను సరి చేయకపోతే ఎలాగ అని ప్రజలు ఆగ్రహిస్తున్నారు.

## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**నాంపల్లి,మే,29(ప్రజాజ్యోతి):**

మండలంలోని చిట్టంపహాడ్ గ్రామంలో శుక్రవారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నాంపల్లి ఎస్సై కే లింగారెడ్డి, గ్రామ సర్పంచ్ కోరే దేవేంద్ర సైదులు రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలు శరీర దారుణ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్ననాటి నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని అన్నారు. యువత మత్తు పదార్దాలకు దూరంగా ఉండి, క్రీడలపై మక్కువ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అమరవాది యాదయ్య, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు బుషిపాక కొండల్, కోరే సత్యనారాయణ, పోలాగొని సాయిలు, బాలకృష్ణ, టోర్నమెంట్ నిర్వాహకులు అంబేద్కర్, శివ , రమేష్, వేణు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# జాన్ పహాడ్ దర్గాలో భక్తులను దోచుకుంటున్న దళారులు

**"లోకల్ వ్యక్తులను పెట్టి అక్రమ వసూళ్లు చేయిస్తున్న కాంట్రాక్టర్**

**ఇదేమిటని ప్రశ్నించిన భక్తులపై దౌర్జన్యం చేస్తున్న దళారులు**

**పాలకవీడు, మే 29(ప్రజా జ్యోతి ):**


తెలంగాణ ఆంధ్ర రెండు రాష్ట్రాలలో జాన్ పహాడ్ దర్గా మత సమరస్యానికి ప్రతీక గా ఉన్నది. కుల మతాలకు అతీతంగా శుక్రవారం, ఆదివారాలలో, అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడికి వస్తుంటారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ఎన్నో సంవత్సరాలుగా భక్తుల మన్ననలు పొందుతున్న సైదులు బాబా, కోర్కెలు తీరిన భక్తులు మొక్కులు చెల్లించటానికి కోళ్లు, యాట పోతులు కోసి దేవుడికి ఫతెహాలు చెల్లిస్తుంటారు.అక్రమ సంపాదనే లక్ష్యంగా కొంత మంది లోకల్ వ్యక్తులు భక్తుల నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. భక్తి ముసుగులో ఎంత దోపిడీ చేసినా ఎవరు పట్టించుకోరు అనే భావనతో భక్తులనుండి వారు ఇష్టం వచ్చిన విధంగా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు.ఎక్కడ ధరల పట్టికలు కనిపించవు దళారులు చెప్పిందే రేటుగా ఇవ్వాలని ఇవ్వకుంటే దౌర్జన్యం చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ఎంతో నమ్మకంతో వచ్చే భక్తులను నిలువు దోపిడీ చేస్తుండడంతో భక్తులు నిరాశ చెందుతున్నారు. అడుగడుగున అక్రమ వసూళ్లు చేస్తూ సైదన్న దర్శనం డబ్బులతో ముడిపెడుతూ నిరుపేదలకు భారంగా మార్చుతున్నారని ప్రజలు భక్తులు అంటున్నారు.

**దళారుల చేతుల్లో దర్గా దర్శనం**

జాన్ పహాడ్ దర్గాను వేలంపాటలో ఎక్కువ మొత్తంలో పాట దక్కించుకొని కొంత మంది కాంట్రాక్టుదారులు రెట్టింపు సంపాదన కోసం భక్తులు, సాధారణ ప్రజల నుండి అన్యాయంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారు. కాంట్రాక్టు పేరుతో భక్తులపై అధిక రేట్లు వసూలు చేస్తున్న అంశంపై చర్యలు తీసుకొని, రేట్ల పట్టికను ప్రజలకు అందు బాటులో ఉంచాలని భక్తులు ఆరోపిస్తున్నారు.

**అక్రమ వసూళ్లతో భక్తుల బెంబేలు**

మేకపోతు హలల్ చేయాలంటే రూ. 750 కోడి హలల్ కి రూ.500 చెలిస్తేనే హలల్ చేయడం జరుగుతుంది దర్గా లోపల మొక్కులు చెలించాలన్న రూ. 1600, బైక్ పూజ కి 500, కారు పూజకి 2000 రూపాయలు డిమాండ్ చేస్తున్నారనీ భక్తులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం రోజు భక్తులు ఇదేమిటి ఇంత రేటు అని భక్తులు ప్రశ్నిస్తే వారిపై ప్రైవేట్ వ్యక్తులతో దాడి చేయిస్తున్నారుఅని భక్తులు వాపోతున్నారు. దర్గా లోపలకి పోవాలన్నా డబ్బులు చెలిస్తేనే లోపలకి అనుమతి అంటూ ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు వాక్ఫ్ బోర్డ్ అధికారులు మాకు ఏం తెలియనట్లుగా మాట్లాడుతున్నారు అని భక్తులు ఆరోపిస్తున్నారు. లోకల్ నాయకుల అండతో మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా
దర్గాకు కాంట్రాక్టర్లు ఎవ్వరు వచ్చిన లోకల్ నాయకుల అండతో మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా చేస్తున్నారని స్థానికుల



ఆరోపణ. వారి అండ ఉంటేనే దందా సాఫీగా సాగుతుందని లేకపోతే వారికి కష్టంగా మారుతుందని, ముడుపుల కోసం , దర్గా, కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లుగా, కొబ్బకాయల కాంట్రాక్టు ఒకరి కి, కొబ్బరి చిప్పలు కాంట్రాక్టు ఒకరికి, హుండీలు ఒకరికి, లడ్డు కాంట్రాక్టు ఒకరికి, ఇలా ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి వారి సహకరంతో భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ**

దర్గాలో ఇంత దోపిడీ జరుగుతున్నా వాక్ఫ్ బోర్డు అధికారులు ఏమీ పట్టనట్లుగా ఉండటం ఏమిటి అని అడిగితే నాకు ఏమీ తెలియదు అన్నారు. ఎందుకంటే వారు వీరు ఒకరికి ఒకరు సహకరించు కుంటారని స్థానిక ప్రజలంటున్నారు.

**జాన్ పహాడ్ దర్గా ఉప సర్పంచ్ నాగరాజు**

జానపహాడ్ దర్గాలో భక్తులకు జరుగుతున్న అన్యాయన్నీ అక్రమ వసూల్లు చేస్తున్న వారిని ప్రశ్నిస్తే నాపై దాడి చేసినారు. అధికార పార్టీ నాయకులతో కలిసి జానపహాడ్ దర్గాలో దందా నిర్వహిస్తున్నారు. దర్గాకు వచ్చే భక్తులనుండి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఉన్నత అధికారులు వాక్ఫ్ బోర్డ్ అధికారులు అధిక వసూలుకి పలుపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆవుల రామారావు

**కోదాడ టౌన్,మే 29 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి, జైలు జీవితం అనుభవించిన ఆవుల రామారావుకు ఉద్యమకారుల ఫోరంలో కీలక బాధ్యతలు దక్కాయి. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆయన నియమితులయ్యారు. ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నియామక పత్రాన్ని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ చేతుల మీదుగా శుక్రవారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో రామారావుకు అందజేశారు. ?ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఫోరం అండగా ఉంటుందన్నారు. ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లిన వారికి మద్దతుగా నిలుస్తూ, ఉద్యమకారులందరినీ ఐక్యం చేసి వారి శ్రేయస్సు కొరకు పాటుపడాలని కోరారు. అనంతరం నూతన ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి, అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు, తుపాకుల. భాస్కర్,నియోజకవర్గం నాయకులుఏనుగుల ఏలేశ్వరావు, మట్టపల్లి. శ్రీనివాస్,మునగాల మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పొలంపల్లి. వెంకటేశ్వర్లు, కోదాడ మండల అధ్యక్షులు కొల్లూరి. వెంకటేశ్వర్లు,అనంతగిరి మండల అధ్యక్షులు సైదులు నాయక్,రాష్ట్ర నాయకులు అజాహార్,కొత్త. శ్రీనివాస్,కుడుముల రాంబాబు, గుండెపంగు రవి, కుడుముల శివ, రజిని,తమలపాకుల. సైదులు పాస్టర్. దానియేలు తదితరులు పాల్గొన్నారు.



# పశుగ్రాసం తగలబెట్టడం హేయమైన చర్య.. బాధ్యులను గుర్తించి చర్యలు చేపట్టాలి


### మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి

**మిర్యాలగూడ, మే 29, (ప్రజాజ్యోతి) :**

రాజకీయంగా ఎదుర్కోలేక గడ్డివాములు తగలబెట్టడం హేయమైన చర్య అని బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి. మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడుకు చెందిన మండల బిఆర్ఎస్ నాయకుడు,మాజీ సర్పంచ్ చౌగాని బిక్షం గౌడ్ కు చెందిన గడ్డివాములను గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. ఈ మేరకు బాధితుడు బిక్షం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బారాస నాయకులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు రాజకీయ కక్షల నేపథ్యంలో దురుద్దేశపూర్వకంగా సుమారు రూ.రెండు లక్షల




విలువ చేసే 15 ఎకరాల గడ్డివాముల ను దగ్ధం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.గ్రామంలో ప్రశాంత పరిస్థితులు నెలకొనేలా రాజకీయపక్షాలు పనిచేయాలన్నారు.బిక్షం గౌడ్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని కొందరు దుండగులు ఇలాంటి



చర్యలకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. పోలీసులు బాధ్యులనుగుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో గతంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ పోలీస్ శాఖస్పందించకపోవడంతో ప్రజలలో భయాందోళ నలను సృష్టించేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, నాయకులు వింజం శ్రీధర్, రంగారెడ్డి, కొ నకంచి శేఖర్ రావు,పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, శంకర్ నాయక్, కృష్ణనాయక్ తదితరులున్నారు.

# చెరువులో మత్స్యకారుడు గల్లంతు.. వెతుకుతున్న ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది

**మిర్యాలగూడ, మే 29,( ప్రజాజ్యోతి ):**



చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారుడు నూకల శంకర్ (39) ప్రమాదవశాత్తు చెరువులో మునిగి గల్లంతయిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడ మండలం యాద్గార్





పల్లి లో వెలుగు చూసింది. రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు గల్లంతైన శంకర్ గురువారం రాత్రి పొరుగువారైన మరో ముగ్గురు మత్స్యకారులతో కలిసి యాద్గార్ పల్లి చెరువులో చేపల వలలు వేయుటకు వెళ్లాడని, ఈ క్రమంలో బలమైన గాలులు వీయడంతో ప్రమాదవశాత్తు నీళ్లలో పడిపోయాడని తెలిపారు. తోటి మత్స్యకారులు వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. అతని ఆచూకీ కోసం పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రప్పించి మరబోట్లతో చెరువు అంతా వెతుకులాట ప్రారంభించారు . అయినప్పటికీ నీరు అధికంగా లోతు ఉండటంతో మృతదేహం లభించలేదు. మృతుడి తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, గౌరవిస్తామన్న ప్రభుత్వ నిర్ణయం పై హర్షం

### – తెలంగాణ ఉద్యమకారుడు రమావత్ బాలు

**మిర్యాలగూడ, మే 29,( ప్రజాజ్యోతి ):**

ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ ఉద్యమకారుడు రామావత్ బాలు నాయక్. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సామెగాని తండాకు చెందిన తాను 2008లో ఉద్యోగ అన్వేషణలో హైదరాబాదులో ఉండి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన తెలంగాణ సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాను అన్నారు. 2014 వరకు సాగిన అనేక రకాల పోరాటాలలో పాల్గొని, పోలీసుల నిర్బంధ ములో చిక్కుకొని, బయటపడినామని అన్నారు. తమలాంటి అనేకమంది ఉద్యమకారుల పోరాట ఫలితంగా తెలంగాణ సిద్ధించిందని అన్నారు. తమ పోరాటాల గుర్తుగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం లో తనకు నియామక పత్రం అందజేశారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి ఉద్యమకారులను ప్రభుత్వ గుర్తించిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను



TELANGANA UDYAMAKARULA SANKSHEMA SANGHAM

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం

రి.నెం. 1026/2014

నియామక పత్రం

శ్రీ / శ్రీమతి RAMAVATH BALU NAIK

తండ్రి / భర్త పేరు R. BIXAM MIRYALAGUDA CONSTITUENCY

నియోజక వర్గం MIRYALAGUDA జిల్లా NALGONDA ఫోన్ నెం 950 256 9921.

Dr. Kacham Satyanarayana
Chairman - TGUKSS
Cell: 9441222429

Prof. Kodandaram
President - TJS

KACHAM FOUNDATION

Kacham Foundation

గుర్తించి, సన్మానిస్తానని పేర్కొనటం హర్షనీయమని, ప్రభుత్వ నిర్ణయానికి ఉద్యమకారుడుగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



## మోత్కూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలి

మోత్కూరు, మే 29 (ప్రజా జ్యోతి);
మోత్కూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కు సొంత బిల్డింగ్ నిర్మించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మోత్కూర్ కి సాంఘిక సంక్షేమం బాలుర గురుకుల పాఠశాల కేటాయించింది గాని సొంత భవనం లేక విద్యార్థులు నానా ఆవస్థలు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జానీ , నవీన్ , గౌతం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులోకి ఎయిర్ టెల్ సేవలు. ఎమ్మెల్యే



నాగారం మే 29 ప్రజా జ్యోతి.

నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామ ప్రజలకు ఎయిర్టెల్ సర్వీస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం గ్రామం నూతనంగా ఏర్పాటు చేసిన టవర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ మునగడలో సెల్ ఫోన్ ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి చిన్న సమాచారాన్ని చేరవేయడానికి సెల్ ఫోన్ పై ఆధారపడుతున్నామని గుర్తు చేశారు. సెల్ ఫోన్ పనిచేయడానికి సిగ్నల్ అవసరం ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వంగూరి దామోదర్ ఉప సర్పంచ్ నంగునూరి మంజుల మండల నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం బయ్యం వెంకన్న నాతి వెంకన్న జిమ్మిలాల్ లక్ష్మయ్య గంట సోమిరెడ్డి యాదగిరి బాలరాజు బిక్షం లింగయ్య సైదులు వార్డు మెంబర్ లు ( పాల్గొన్నారు.

## చల్లూరు లో కొనసాగుతున్న అక్రమ క్రషర్....

చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్....

రాజాపేట మే 29 (ప్రజా జ్యోతి )

రాజాపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లోని వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన అక్రమ క్రషర్ అక్రమంగా కొనసాగుతున్నట్లు స్థానిక రైతులు ప్రజలు తెలిపారు. శు క్రవారం వారు వివరాలు తెలుపుతూ వంటి సాకులతో అధికారుల అండదండలతో క్రషర్ నడుస్తున్నట్లు చెప్పారు పూర్తి ఆధారాలతో సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయనున్నట్లు రైతుల ప్రజలు చెప్పారు. స్థానిక అధికారులు అండదండలతోనే దొంగతనంగా క్రషర్ నడుస్తుందని ఆరోపించారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని చిల్లింగ్ సెంటరు గేటుకు తాళం వేసి రైతుల నిరసన

రాజాపేట మే 29 (ప్రజా జ్యోతి ) మదర్ డైరీ యాజమాన్యం పెండింగ్ బిల్లులు విడుదల చేశామని గొప్పలు చెప్పుకుందే తప్ప, క్షేత్రస్థాయిలో రైతులకు ఒక్క రూపాయి కూడా అందలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం రాజపేట మదర్ డైరీ చిల్లింగ్ సెంటర్ వద్ద రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పాడి రైతులు చిల్లింగ్ సెంటర్ ప్రధాన గేటుకు తాళం వేసి, యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ?7 బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని, ఇంకా రావాల్సిన 7 బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు . వడ్డీ తో సహా చెల్లించాలన్నారు. నెలల తరబడి బిల్లులు ఆపేసి రైతులను ఇబ్బంది పెట్టినందుకు గాను, ఆ బకాయిలను వడ్డీతో సహా చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. ?ప్రకటనలకే పరిమితం కాకుండా రైతులకు బకాయి బిల్లులు ఇవ్వాలన్నారు. "రాత్రి పగలు కష్టపడి, అప్పులు తెచ్చి పశువులను పోషిస్తూ డైరీకి పాలు పోస్తుంటే... బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, అప్పులకు వడ్డీలు కట్టకుండా ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు చెప్పారు. ?అధికారులు స్పందించి తక్షణమే బకాయిలు చెల్లించకపోతే, రాబోయే రోజుల్లో ఆందోళనను ఉధృతం చేస్తామని, డైరీ పరిధిలోని మిగతా గ్రామాల్లోని రైతులను కూడా ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని పాముకుంట గ్రామ పాడి రైతులు హెచ్చరించారు.



# పండగొచ్చిందా... గొడవలే!

చింతలపాలెం, మే 29 (ప్రజా జ్యోతి) :




పండగంటే ఆనందాలు, ఆత్మీయ పలకరింపులు, బంధుమిత్రులతో సందడి. కానీ చింతలపాలెం మండలంలోని కిష్టాపురం గ్రామంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటుంది. అక్కడ పండగ వచ్చిందంటే చాలు పాత కక్షలు, వర్గ విభేదాలు మళ్లీ తెరపైకి వస్తాయి. కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో సంతోషంగా గడపాల్సిన పండుగ రోజునే ప్రత్యర్థి వర్గాలతో ఘర్షణలకు సిద్ధమవుతుంటారు. ప్రతిసారి గొడవలు చెలరేగినప్పుడు ఒకరిపై ఒకరు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడం, ఇళ్లపై పడి విధ్వంసం సృష్టించడం, ఆస్తులను ధ్వంసం చేయడం పరిపాటిగా మారింది. చిన్నచిన్న వివాదాలు క్షణాల్లోనే తీవ్ర ఘర్షణలకు దారి తీస్తుండటంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. ఫలితంగా ఇరు వర్గాల కుటుంబాలు గాయాలతో పాటు ఆర్థికంగా కూడా తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. పండుగ సంబరాల కంటే కక్షలు, ప్రతీకారాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న గ్రామంగా కిష్టాపురం నిలుస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. గ్రామంలో ఆదిపత్య పోరులో భాగంగా ఇరు పార్టీల నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి ఘర్షణలకు దిగుతున్నారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ తరువాత బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఏది మారిన వర్గ పోరు మారడం లేదు పోలీసులు గ్రామంలో శాంతి భద్రతలపై అవగాహన కల్పించినా, ఇరు వర్గాల తీరు మాత్రం మారడం లేదు. ప్రతి పండుగ సందర్భంలోనూ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం గురించి ఆలోచించాల్సిన యువత సైతం వర్గ రాజకీయాలు, పాత కక్షల ప్రభావానికి లోనై ఘర్షణల్లో పాల్గొనడం గమనార్హం. ఇకనైనా ఇరు వర్గాలు కక్షలు వీడి శాంతియుత వాతావరణం నెలకొంటుందా వేచి చూద్దాం. అభివృద్ధి కార్యక్రమాలతో గుర్తింపు పొందాల్సిన గ్రామం తరచూ ఘర్షణలు, వర్గ విభేదాలతోనే వార్తల్లో నిలవడం స్థానికులను కలవరపెడుతోంది. పాత కక్షలు వీడి గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మేమే రాజులము... మేమే మంత్రులము అన్నట్లు వ్యవహరించిన కేసీఆర్ కుటుంబానికి ప్రజలు గుణపాఠం చెప్పారు !

మోత్కూరు, మే 29 (ప్రజా జ్యోతి):

గత ప్రభుత్వ బి హయాంలో మేమే రాజులము... మేమే మంత్రులము అన్నట్లుగా వ్యవహరించిన కేసీఆర్ కుటుంబానికి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్డలూరు లక్ష్మణ్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత, తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ లు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియామకమైన సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూరు లోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో భారీ సన్మాన సభ నిర్వహించారు. చాకలి ఐలమ్మ, శ్రీకాంతాచారి చిత్రపటాలకు మంత్రి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమాలకు పురిటి గడ్డ లాంటిదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులు ప్రజలను ఉద్యమాల వైపు చైతన్యపరిచారని అన్నారు. మార్పు కోరుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన రంజకమైన ప్రజాపాలన సాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీ మేరకు శంకరమ్మ ను చిట్యాల శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలుగా ముఖ్యమంత్రి నియమించారని కొనియాడారు. కళాకారులకు, కవులకు, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న, జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఎం భాస్కరరావు, చౌటుప్పల్ డి.ఎస్.పి పి మధుసూదన్ రెడ్డి, మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనె ముందల విమల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, డిసిసి జిల్లా కార్యదర్శి అవిశెట్టి అవిలుమల్లు, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు పైల సోమిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, గుండగోని రామచంద్ర గౌడ్, ఎడ్ల శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఇటికాల చిరంజీవి, గుండగోని జోజి తదితరులు పాల్గొన్నారు.





# అమర వీరుల ఉసురు తగిలి బిఆర్ఎస్ ప్రభుత్వం పతనమైంది !

మోత్కూరు, మే 29 )ప్రజా జ్యోతి):

తెలంగాణ ఉద్యమ అమర వీరుల ఉసురు తగిలి బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం అయిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మోత్కూరులోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాళ్ళు కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేతలకు జరిగిన సన్మాన కార్యక్రమం సభలో పాల్గొని మాట్లాడారు. దళితుల అభివృద్ధి కోసం నాటి ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ ఇందిరా గాంధీలు పంచవర్ష ప్రణాళికలు అమలు చేసిన చరిత్ర ఉందన్నారు. బెంగాల్లో బిజెపి అధికారంలోకి వచ్చిందని, తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తావని పగటి కలలు కంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి రెండవసారి సీఎం కావడం తథ్యమని జ్యూస్ ఏం చెప్పారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలోని పథకాలన్నింటికీ రేవంత్ రెడ్డి నామకరణం చేసి అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ పోరాటంలో సుమారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 4000 మంది అమరులయ్యారని తెలిపారు. ప్రజా కవి గద్దర్ బిడ్డకు సైతం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆమెను గౌరవించిందని తెలిపారు. హైదరాబాదులోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు నామకరణం చేసి ఉద్యమకారులపై తన గౌరవాన్ని సీఎం రేవంత్ రెడ్డి చాటుకున్నారని కొనియాడారు. సభలో కళాకారుడు గీత రామ నరసయ్య బృందం ఆటపాటలు వీక్షకులను అలరించాయి.



# రఘునాథపురంలో చేనేత కార్మికుల సమ్మెకు సిపిఐ సంఘీభావం



రాజాపేట మే 29 (ప్రజా జ్యోతి )

రాజపేట మండలం రఘునాథపురం, భావన రుషి చేనేత కార్మికుల సమ్మె శుక్రవారం 8వ రోజుకు చేరుకుంది, యజమానుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో భావన రుషి చేనేత కార్మికులు దీక్ష శిబిరం వద్ద వంటా వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు సంఘీభావం తెలపడానికి సిపిఐ నాయకులు చిక్క వెంకటేశం పాల్గొని మాట్లాడారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరలు పెంచాల్సి ఉన్న యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. వారం రోజులుగా సమ్మె జరుగుతున్న యాజమాన్యాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రోజు పని చేస్తే గాని పూట గడవని చేనేత కార్మికులు వారం రోజులుగా సమ్మె చేస్తున్న నేత కార్మికులకు, గత ఆరు సంవత్సరాలుగా కూలి రేట్లు పెంచకపోవడం విడ్డూరమని ఈ గత ఆరు సంవత్సరాల లో నిత్యవసర సరుకులు రోజురోజుకి పెరుగుతున్న నైపద్యంలో కార్మికులు చేస్తున్న పనికి ప్రతిఫలం మాత్రం శూన్యంగా మారిందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరలు పెంచాల్సిన యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని అన్నారు, యాజమాన్యాలు స్పష్టత ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. నిత్యవసర సరుకులతో పాటు పెట్రోల్ డీజిల్ ధరలు కూడా రెండింతలు అయ్యాయని ఇప్పటికైనా యాజమాన్యాలు నేత కార్మికుల సమస్యను మానవత దృక్పథంతో అర్థం చేసుకొని కూలి రేట్ల ధరలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొని భావన రుషి కార్మిక సంఘానికి సంఘీభావం తెలిపారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రచ్చ నర్సింహులు, గ్రామ శాఖ సిపిఐ కార్యకర్తలు గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

# కీత రాజయ్య కుటుంబానికి అండగా ఉంటాం

### పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు

### రోడ్డు ప్రమాదంలో కుల బంధువుల మృతి తీవ్ర బాధాకరం:

### బాధితులను పరామర్శించిన కార్పొరేషన్ చైర్మన్, కుల నాయకులు

మునగాల మే 29 ప్రజా జ్యోతి:

రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన కీత రాజయ్య, వారి కుమార్తె సునీత కుటుంబానికి పెరిక సమాజం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ దొంగరి వెంకటేశ్వర్లు (డి.వి) భరోసా ఇచ్చారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి తోడుగా నిలుస్తామని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో కుల బంధువులు మృత్యువాత పడడం తీవ్ర బాధాకరమని సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.సూర్యాపేట జిల్లా మునగాల మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కీత రాజయ్య, వారి కుమార్తె సునీత ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ సంఘటన పెరిక సమాజాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ దొంగరి వెంకటేశ్వర్లు, జిల్లా ముఖ్య సలహాదారు డా. మిన్నా శివ రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు, కుల నాయకులు వెంకట్రాపురం గ్రామంలోని మృతుల స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ పరామర్శలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిల వెంకటనారాయణ,దొంగరి శ్రీనివాస్ రావు,తొగరు మల్లికార్జున్, బొలిశెట్టి మధు,బందు వీరయ్య,తిపిరిశెట్టి రాజు, మునగాల మండలం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, నెమ్మని నాగేశ్వర్రావు,బచ్చు శ్రీనివాస్, సంధ్యాల వెంకటనారాయణ,సంధ్యాల వినోద్ ఇతర కుల బంధువులు పాల్గొన్నారు.ఈ దుర్ఘటనలో కుటుంబానికి కలిగిన తీరని లోటు పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధిత కుటుంబ సభ్యులైన కీత రామనర్సమ్మ, కీత రామయ్య, కుమార్తెలు చంద్రకళ, స్వరూపలను ఓదార్చారు. అసెంబ్లీ చీఫ్ మార్షల్ తొగరు కరుణాకర్ జరిగిన సంఘటనను కార్పొరేషన్ చైర్మన్ డి వి కి వివరించారు.

**ఈ విషాదం అందరినీ కలచివేసింది:**

అనంతరం దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాజయ్య, సునీత మృతి ఎంతో బాధాకరమని, ఈ విషాదం ప్రతి పెరిక కుటుంబాన్ని కలచివేసిందని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి పెరిక సమాజం అండగా నిలుస్తుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పరంగా అందాల్సిన పరిహారం, సంక్షేమ పథకాల ప్రయోజనాలు కుటుంబానికి చేరేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు శ్రీ బందు శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి కుటుంబం తమ సొంత కుటుంబమేనని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవడం మన అందరి బాధ్యత అని అన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పెరిక సమాజం ఎల్లప్పుడూ వారికి తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కీత రమేష్, కీత వెంకటేశ్వర్లు, కీత వెంకటప్పయ్య, కీత రామారావు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

భువనగిరి, మే 29(ప్రజా జ్యోతి న్యూస్):

భూ భారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, మీసేవ అప్లికేషన్లు, కోర్టు కేసులు, ధాన్యం కొనుగోలు వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మండల తహసీల్దార్లకు సూచించారు. శుక్రవారం వీసీ హాల్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి మండల తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.భూ భారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మీసేవ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలని, భూ భారతి దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. అలాగే ఎస్ఐఆర్, కోర్టు కేసులు, జనాభా గణన అంశాలపై కూడా అధికారులతో సమీక్ష నిర్వహించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, మండల తహసీల్దార్లు, పాల్గొన్నారు.



# జాతీయ వేదికపై శివారెడ్డిగూడెం సత్తా.. సేవలలో విశిష్ట గుర్తింపు






**భూదాన్ పోచంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి)**

మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామపంచాయతీకి జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. అస్సాంలోని గువాహటిలో శుక్రవారం నిర్వహించిన "సేవా సే సమృద్ధి -- పంచాయతీ ఆధ్వర్య సేవల ప్రాంతీయ వర్క్‌షాప్" లో గ్రామపంచాయతీకి ప్రత్యేక ప్రశంసా పురస్కారం సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, పంచాయతీ సెక్రటరీకి అందజేశారు. పారదర్శకత, సమగ్రత, ప్రజాకేంద్రీకృత సేవల అందించడంలో శివారెడ్డిగూడెం గ్రామపంచాయతీ చూపిన కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవలలో ఈ గుర్తింపు రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నల్గొండ తహశీల్దార్ కార్యాలయంలో నూతన ఆర్ఐ గా శ్రీధర్ బాధ్యతల స్వీకరణ

### ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించే దిశగా కృషి చేస్తా..

### రెవెన్యూ శాఖ సేవలు మరింత మెరుగుపరుస్తాం..

### ఆర్ ఐ జంపాల శ్రీధర్





నల్గొండ మే 29, (ప్రజా జ్యోతి): నల్గొండ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో నూతన రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్.ఐ) గా జంపాల శ్రీధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన దేవరకొండ తహశీల్దార్ కార్యాలయం నుంచి బదిలీపై నల్గొండకు వచ్చారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆర్.ఐ ఎమ్ డి గౌస్ నాంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయనికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో జంపాల శ్రీధర్ ను నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ సిబ్బంది శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ.. నూతన బాధ్యతలను ప్రజలకు సమర్థవంతంగా పారదర్శకంగా,వేగవంతమైన సేవలు అందించే దిశగా కృషి చేస్తానని మెరుగైన సేవలు అందిస్తానని ఆర్ఐ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విజయ్ శేఖర్ కార్యాలయ సిబ్బంది మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నూతన డిప్యూటీ తహసీల్దారుగా రమేష్ పదవీ బాధ్యతల స్వీకారం..



నల్గొండ మే 29, (ప్రజా జ్యోతి): నలగొండ తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా డిప్యూటీ తహసీల్దారుగా రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం రమేష్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన స్థానంలో డిప్యూటీ తహసీల్దారుగా విజయశేఖర్ కొనసాగనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యాలయ పరిపాలనను సమర్థవంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రైతులకు 90 శాతం సబ్సిడీపై జిప్సం పంపిణీ



**మునగాల, మే 29 (ప్రజాజ్యోతి):**

రైతులకు 90 శాతం సబ్సిడీపై జిప్సం పంపిణీ కార్యక్రమం గురువారం మునగాల మండలంలో నిర్వహించారు. మండలానికి ప్రభుత్వం 70 టన్నుల జిప్సంను కేటాయించగా, ఇందుకు సంబంధించి 40 మంది రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి డీడీలు పంపించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం మునగాల సహకార సంఘం గోడౌన్ నుంచి రైతులకు జిప్సంను పంపిణీ చేశారు. చౌడు భూముల్లో ఎకరానికి 500 కిలోల చొప్పున జిప్సం వినియోగించాలని అధికారులు రైతులకు సూచించారు. జిప్సం వినియోగంతో భూమి సారవంతత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకురాలు ప్రశాంతి, మండల ఎంపీడీవో రమేష్ దీనదయాల్, మండల వ్యవసాయ అధికారి రాజు, ఎంపీఓ నరేష్, మునగాల సహకార సంఘం చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, ఏఈఓ మహిత, సహకార సంఘం కార్యదర్శి బసవయ్యతో పాల్గొన్నారు.

# ఘనంగా ఏఎస్ఐ పుల్లయ్య,లక్ష్మీదేవిల వివాహ వార్షికోత్సవ వేడుకలు

### ఆలయంలో ప్రత్యేక పూజలు


నాగార్జునసాగర్ మే 29 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఎస్పీఎఫ్ ఏ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పుల్లయ్య మరియు వారి సతీమణి లక్ష్మీదేవిల 33వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,శుక్రవారం నాగార్జునసాగర్ పట్టణంలో తమ ముప్పై మూడేళ్ల సుదీర్ఘ దాంపత్య జీవన ప్రస్థానాన్ని విజయవంతం గా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ దంపతులు స్థానిక దేవాలయాన్ని సందర్శించారు,ఆలయంలో,లక్ష్మీదేవి-పుల్లయ్య దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి,వేద మంత్రాల నడుమ ఆశీర్వచనాలు పలికారు.పూజా కార్యక్రమాల అనంతరం స్థానిక కాలనీవాసులు,ఎస్పీఎఫ్ సిబ్బంది మరియు ఆత్మీయుల సమక్షంలో వివాహ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా హాజరైన ప్రతి ఒక్కరూ ఆదర్శ దంపతులుగా నిలిచిన పుల్లయ్య-లక్ష్మీదేవిలకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఉపాధి హామీ.. పేదలకు అండ





## కూలీలతో కలిసి సర్పంచ్ సహపంక్తి భోజనం

### సొంత ఖర్చులతో భోజనాలు ఏర్పాటు చేసిన ప్రదీప్ జీ

### స్వాములవారి లింగోటంలో పనుల పరిశీలన

**చౌటుప్పల్, మే 29 ( ప్రజా జ్యోతి )**

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి హామీ పథకం ఒక గొప్ప ఆర్థిక భరోసా అని చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ అన్నారు. శుక్రవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.?అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా ఈ పథకం కోట్లాది మంది పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. సోనియా గాంధీ, మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిల హయాంలో ప్రవేశపెట్టిన ఈ పథకం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని గుర్తు చేశారు. వంద రోజుల పని కల్పించడం ద్వారా నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని కొనియాడారు.స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ ప్రదీప్ జీ తన మానవీయతను చాటుకున్నారు. తన సొంత ఖర్చులతో కూలీలందరికీ రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేయించారు. అందరితో కలిసి ఆయన కూడా సహపంక్తి భోజనం చేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. సర్పంచ్ స్వయంగా తమతో కలిసి భోజనం చేయడం పట్ల కూలీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రైతు గోసపై పోచంపల్లిలో "బీఆర్ఎస్ ధర్నా"

## రైతే దేశానికి వెన్నుముక.. అలాంటి రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### – మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి):**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పోచంపల్లి మండల మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

దేశానికి వెన్నుముకైన రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు రాజుల్లా జీవించారని, మార్కెట్‌కు ధాన్యం తీసుకొచ్చిన 45 రోజుల్లో కొనుగోళ్లు పూర్తయ్యేవని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం కూడా ధాన్యం కొనుగోలు కాలేదని అన్నారు. రైస్ మిల్లర్ల సమస్యలు ఉంటే ప్రభుత్వం




వారితో మాట్లాడాలని, రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. జూన్ మొదటి వారంలోగా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొట్టి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సిలువేరు బాల నరసింహ, నాయకులు ముత్యాల మహిపాల్ రెడ్డి, బత్తుల



శ్రీశైలం, రావుల శేఖర్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, సీత వెంకటేష్, పెద్దల చక్రపాణి, బాత్కా లింగస్వామి, గుండు మధు, కోట రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి గ్రామ రైతులు జీవన ఉపాధి చేసుకునే కూలీలు ఆవేదనతో తాసిల్దార్ కి వినతిపత్రం

**అనంతగిరి మే 29 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అనంతగిరి గ్రామనివాసులు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ కాలనీ కి చెందిన గ్రామస్తులు రైతులు మరియు జీవన ఉపాధి చేసుకొనే కూలీలు శుక్రవారం తాసిల్దారి కార్యాలయంలో వారి సమస్యలకు పరిష్కారం కొరకు అనంతగిరి తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు జీవనోపాధి చేసుకునే కూలీలు మాట్లాడుతూ అనంతగిరి గ్రామం ఎస్సీ కులానికి చెందిన మేము గత 40 సంవత్సరాలుగా సర్వే నెంబర్ 860 బండకు ఆనుకొని మాకు వ్యవసాయ భూములు ఉన్నాయి మా పంట కోత కాలంలో పండిన పంటను వాటి నుండి వచ్చిన ధాన్యాన్ని 860 సర్వే నెంబర్ గల బండమీద కల్లాలుగా మార్చుకొని మా ధాన్యాన్ని ఆరబెట్టుకుంటాము మరియు మా పంట పొలాలకి వెళ్లాలన్న తిరిగి రావాలన్నా సర్వేనెంబర్ 860 ఇదే బండ మీద నుండి దారిఉన్నది.

అదే రీతిగా అనంతగిరి గ్రామానికి సీనరేజీ కడుతూ 40 సంవత్సరాలుగా గృహ నిర్మాణాలకు ఉపయోగించే రాయి మెటీరియల్ ను కూలీలమైన మేము కొట్టుకొని జీవిస్తున్నాము కావున మా జీవన ఉపాధి దెబ్బతీయకుండా మా రైతులకు పంట పొలాలకు దారి మార్గం లేకుండా ఇట్టి బండమీద ఎటువంటి నిర్మాణాలు జరగకుండా మా రైతులకు మరియు జీవన ఉపాధి చేసుకునే మా కూలీలకు మా గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరినారు.

